● సేవ్ వాటర్



ర్యాలీ నిర్వహిస్తున్న జలమండలి అధికారులు, సిబ్బంది, స్థానికులు

ప్రపంచ జల దినోత్సవం 2025 సందర్భంగా అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్‌లో జలమండలి ఆధ్వర్యంలో ఆదివారం క్యాంపెయిన్ నిర్వహించారు. సున్నం చెరువు నుంచి గాంధీ విగ్రహం వరకు ప్లకార్డులు, బ్యానర్లు చేతబూని జలమండలి సిబ్బంది, స్థానిక ఔత్సాహికులతో పాటు జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ శివ హాజరయ్యారు. 'సేవ్ వాట్' అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో జలమండలి గాయత్రి నగర్ సెక్షన్ మేనేజర్ అన్వెత్ కుమార్, జనని ఫౌండేషన్ ప్రతినిధులు, గాయత్రి నగర్ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

-అల్లాపూర్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి)

● నిధుల కోసం వినతి



కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో లైబ్రరీ బిల్డింగ్, సింథటిక్ బాస్కెట్ బాల్ అభివృద్ధి పనులు చేపట్టాలని కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రధానకార్యదర్శి అంజిబాబు కోరారు. ఆ మేరకు ఎంపీ రాజేందర్‌కు వినతి అందజేశారు. తన కోటా నిధులు విడుదల చేయాలన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి).

ఎంపీ ప్రత్యేక పూజలు

కూకట్‌పల్లి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): మూసాపేటలోని యాదవబస్తీలో భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవాస్థానంలో దేవతామూర్తులకు నిర్వహించిన కల్యాణంలో మేడ్చల్-మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ కమిటీ సభ్యులు ఆయన్ను సాదరంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీ కొట్టిన కారు

● డ్రైవర్ నిద్రమత్తే కారణం



ఢీకొన్న రెండు కార్లు

బాలానగర్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): నిద్రమత్తులో ఉన్న కారుడ్రైవర్ డివైడర్‌ను ఢీ కొట్టి.. రివర్స్ చేస్తుండగా మరొక కారును ఢీకొట్టాడు. ఈ వాహనం వెనుక వస్తున్న ఆటో సైతం బోల్తా పడింది. ఆదివారం తెల్లవారుజాము ఎస్ఎస్‌కేకే వద్ద ఈ ఘటనలు జరిగాయి. కూకట్‌పల్లి వైపు నుంచి బోయినపల్లి వైపునకు కారు వెళ్తోంది. ఎస్ఎస్‌కేకే వద్దకు రాగానే కారుడ్రైవర్ నిద్ర మత్తు జారుకోవడంతో డివైడర్‌ను ఢీ కొట్టాడు. వెంటనే రివర్స్ చేస్తుండగా వెనుక వస్తున్న మరో కారును సైతం ఢీ కొట్టాడు. ఈ ప్రమాదాన్ని చూసుకుంటూ వస్తున్న ఆటో సైతం అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఇందులో ఎవరూ లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే డివైడర్‌ను ఢీ కొట్టిన కారుడ్రైవర్‌ను స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు.




పంచాంగం ఆవిష్కరిస్తున్న సమితి రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమాచార్య, కులశేఖరాచార్యులు

పంచాంగం ఆవిష్కరణ

హైదర్‌నగర్, మార్చి23(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర శ్రీవిశ్వావసు నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ ఆదివారం జరిగింది. భారత్‌వికాస్ పరిషత్ శాంతినగర్ కూకట్‌పల్లిలోని శ్రీదేవ కార్మిక సేవా సేవాసమితి ఆధ్వర్యంలో భాగవత సప్తాహంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండపాక కృష్ణమాచార్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అష్టవధాని కులశేఖరాచార్యులు, సముద్రాల వేణుగోపాల చార్యులు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ హనుమంతరావు, కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, నర్సింహాచార్యులు, కృష్ణమాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

అప్రమత్తతే అసలైన మందు



● అవగాహనతోనే క్షయ నివారణ
● నిర్ధారణకు తెమడ, ఛాతి పరీక్ష తప్పనిసరి
● బాధితులకు ఉచిత మందులు
● నేడు ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం

రెండు వారాలుగా నిరంతరంగా దగ్గితే క్షయ కావొచ్చు. దగ్గరలోని పీహెచ్‌సీకి వెళ్లి తెమడ లేదా ఛాతి స్కానింగ్ చేయించుకోవాలి. ప్రారంభంలో టీబీని గుర్తిస్తే నివారణ సాధ్యమేనని వైద్యులు చెబుతున్నారు. వ్యాధి ముదిరితే ప్రాణానికే ప్రమాదం కావచ్చు. అవగాహనతోనే నివారణ సాధ్యమని పేర్కొంటున్నారు. బాధితులకు ప్రభుత్వం ఉచితంగా మందులను అందజేస్తోంది. నేడు ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం..

కూకట్‌పల్లి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): క్షయ నివారణకు టీబీ నియంత్రణ అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. కాని బాధితుల సంఖ్య అదుపులోకి రావడం లేదు. క్షేత్ర స్థాయిలో ప్రజలలో అవగాహన లేకపోవడమే అని పలువురు అభిప్రాయ పడుతున్నారు. వ్యాధి సోకిన వారికి నెలనెలా ఉచిత మందులు అందజేస్తారు. అయితే వ్యాధి నివారణ కోసం టీబీ నియంత్రణ అధికారులు కృషి చేస్తున్నారు.

వ్యాధి సోకుతుందిలా

క్షయ ఒక అంటు వ్యాధి. మైకో బ్యాక్టీరియాం ట్యూబర్క్యులోసిస్ అనే సూక్ష్మజీవి ద్వారా సంక్రమిస్తుంది. ఈ వ్యాధితో బాధపడుతున్న వారు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు టీబీ క్రిములు సన్నని తుంపర్ల ద్వారా గాలిలోకి వ్యాపిస్తాయి. అదే సమయంలో ఎవరైన పీల్చినప్పుడు వారికీ సోకుతుంది. హెచ్ఐవీ బాధితులకు ఇది త్వరగా సోకుతుంది. వెంట్రుకలు, గోళ్ల మినహా అన్ని అవయావాల్లోనూ నివసించే ప్రమాదకరమైన సూక్ష్మక్రిమి. సాధారణంగా క్రిమి 90 శాతం మందిలో క్రియా రహితంగా ఉంటుంది. పొగ, మద్యం తాగేవారు, హెచ్ఐవీ బాధితులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారికి రోగ నిరోధక శక్తి చాలా బలహీనంగా ఉంటే ఈ వ్యాధి తొందరగా సోకే అవకాశం ఉంది. ఊపిరితిత్తులే కాదు శరీరంలోని ప్రతీ అవయవానికి సోకుతుందని వైద్యనిపుణులు చెబుతున్నారు.

గుర్తించడం ఇలా

రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం వేళలో జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, ఛాతిలో నొప్పి, దగ్గినప్పుడు రక్తం పడటం వంటివి టీబీ లక్షణాలు. ఇవి ఉంటే వెంటనే సమీంలోని ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి తెమడ పరీక్ష చేసుకోవాలి. ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగానే పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారిస్తారు.



టీబీ నివారణ పోస్టర్ విడుదల చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు

టీబీ నియంత్రణకు చర్యలు



కూకట్‌పల్లి, బాలానగర్ మండలాల పరిధిలో 1,300 మంది క్షయ బాధితులు ఉన్నారు. 2023లో 1,210 బాధితులుంటే 2024లో మరో 90 మంది పెరిగారు. 2025 జనవరి నుంచి నేటి వరకు 290 మందిని గుర్తించాం. టీబీ నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలలో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉంది. ఈ వ్యాధితో బాధపడుతున్నవారు ప్రభుత్వ ఆస్పత్రిలో పేరు నమోదు చేసుకోవాలి. నెలనెలా మందులు అందజేస్తున్నాం.

- మోహన్, టీబీ నియంత్రణ సూపర్‌వైజర్ కూకట్‌పల్లి

విధిగా మందులు వాడాలి



టీబీ సోకిన వారు విధిగా మందులు తీసుకోవాలి. 6 నెలల నుంచి 9 నెలలు తప్పక వాడాలి. రెండువారాల పాటు దగ్గు, జ్వరం వస్తే తప్పక తెమడ పరీక్ష, ఎక్స్‌రే గానీ తీయించి వైద్యుడికి చూపించాలి. లక్షణాలు ఉంటే బాసిల్లాస్ కాల్మెట్ గ్వెరిన్ (బీసీజీ) టీకా తీసుకోవాలి. నవ్వడం, తుమ్మడం, దగ్గడం చేసినప్పుడు నోటికి అరచేతిని అడ్డుపెట్టుకోవాలి. తప్పనిసరిగా సర్జికల్ మాస్క్ ధరించాలి.

- డాక్టర్ సంధ్యస్వరూప, పల్మనాలజిస్ట్ కూకట్‌పల్లి

ప్రైవేట్ ఆస్పత్రులూ.. వివరాలు ఇవ్వాల్సిందే..

ప్రైవేట్ ఆస్పత్రిలో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే వారి వివరాలు టీబీ నియంత్రణ శాఖ అధికారులకు అందించాలి. ఇప్పుడు సాంకేతిక ఆధారంగా ని-క్షయ్ యాప్ ద్వారా ప్రైవేట్ ఆస్పత్రులు బాధితు వివరాలు అందిస్తున్నారు. వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి అధికారులు వైద్యసేవలు అందిస్తున్నారు.

నేడు అవగాహన ర్యాలీ

క్షయ వ్యాధి నివారణ అవగాహన ర్యాలీ కూకట్‌పల్లి రామ్‌దేవ్‌రావు ఆస్పత్రి నుంచి ప్రారంభం కానుంది. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతులమీదుగా జెండా ఊపి ప్రారంభిస్తారు. ఆ మేరకు పోస్టర్‌ను ఆవిష్కరించారు.

సమస్యల పరిష్కారానికే బస్తీ బాట

● ఎంపీ ఈటల రాజేందర్



బస్తీ బాటలో ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ నాయకులు

బాలానగర్/ఓల్డుబోయినపల్లి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారానికే బస్తీ పర్యటన అని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. ఆదివారం బీజేపీ బస్తీ పర్యటనలో భాగంగా బాలానగర్ డివిజన్ పరిధి ఇందిరానగర్, శ్రీశ్రీ నగర్, రాజీవ్ గాంధీలో పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తలు డప్పు వాయిద్యాలు, పార్టీ జెండాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం 50 ఏళ్లుగా గుడిసెలు వేసుకుని నివసిస్తుంటే కొందరు ఇబ్బందుల పాలు చేస్తున్నారని గుడిసె వాసులు వాపోయారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఓల్డుబోయినపల్లిలోనూ..

ఆదివారం సాయంత్రం ఎంపీ అంజయ్యనగర్, హస్మత్‌పేట వడ్డెర బస్తీలో ఎంపీ ఈటల పర్యటించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. అంజయ్యనగర్ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఈటలను అర్చకులు పట్టువస్త్రాలతో సత్కరించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి కాంతారావు, బీజేపీ కార్యవర్గ సభ్యుడు రాజేశ్వర్‌రావు, బాలానగర్, ఓల్డుబోయినపల్లి డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలన్నీ తుంగలోకే..

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
● బీఆర్ఎస్‌లో చేరిన పలువురు కాంగ్రెస్ నేతలు



ఎమ్మెల్యే కృష్ణారావుతో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

కూకట్‌పల్లి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు తుంగలోకి తొక్కారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన 50 మంది కాంగ్రెస్ నేతలతో కలిసి హైదర్‌నగర్ డివిజన్ రామ్ నరేశ్‌నగర్ మాజీ అధ్యక్షుడు వెంకటేశ్‌యాదవ్ స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాధవరం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అబద్ధపు ప్రచారాలతో గద్దెనెక్కిన ప్రభుత్వం అంకెలగారడీతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని కృష్ణారావు విమర్శించారు. కూకట్‌పల్లి కార్పొరేటర్ సత్యనారాయణరావు, మాజీ కార్పొరేటర్ రంగారావు, బీఆర్ఎస్ నాయకులు కలీం, శ్రీకాంత్, శ్రీనివాస్‌తో పాటు బీఆర్ఎస్‌లో చేరిన వారిలో వెంకటయ్య, అర్జున్‌రెడ్డి, రాము, మహేశ్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

కూకట్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కృష్ణారావు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేశారు. అనంతరం మూసాపేట యాదవబస్తీలో భ్రమరాంబికా మల్లికార్జునస్వామి కల్యాణంలో ఎమ్మెల్యే కృష్ణారావు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా బోనాలు

కేపీహెచ్‌బీకాలనీ: ఈదమ్మ-ఎల్లమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. మూసాపేట్ ఈదమ్మ రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, తూము శ్రావణ్‌కుమార్ అమ్మవార్లను దర్శించుకున్నారు. సుందర్, యాదగిరి, ఎన్.స్వామి, రాజు, యాదయ్య, శంకర్, నరేష్ బాబు, శ్రీశైలం, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



దయాకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న యువజన సంఘం నాయకులు

అద్దంకి దయాకర్‌కు సత్కారం

బాలానగర్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికైన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అద్దంకి దయాకర్‌ను బాలానగర్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఆదివారం ఆయన నివాసంలో ఐఎన్‌టీయూసీ కూకట్‌పల్లి నియోజకవర్గ అధ్యక్షుడు, ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం గ్రేటర్ అధ్యక్షుడు కర్ణనాగరాజు ఆధ్వర్యంలో ఆలిండియా అంబేడ్కర్ సంఘం గ్రేటర్ ఉపాధ్యక్షుడు కూతాడి కృష్ణ, జై భీం మాల బహుజన సంఘం ప్రధాన కార్యదర్శి చక్రవర్తిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.



ఇఫ్తార్‌లో నర్సింహయాదవ్‌కు పండ్లు తినిపిస్తున్న మైనార్టీ నేతలు

గౌరీనగర్‌లో 'ఇఫ్తార్'

ఓల్డుబోయినపల్లి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. ఆదివారం రాత్రి డివిజన్ పరిధి గౌరీనగర్‌లో మసీద్ పెద్దలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌గౌడ్, మైనారిటీ అధ్యక్షుడు ఇర్ఫాన్, సయ్యద్ ఎజాజ్, నవాజ్‌గౌరీ , ఇలియాస్‌బేగ్, నదేం పటేల్, సదన్‌గౌరీ, షేక్ షకీల్, శన్‌వాన్ తదితరులు కూడా పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన

హైదర్‌నగర్, మార్చి23(ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటిజన్స్‌లో వచ్చే మతిమరుపు, వివిధ మానసిక ఆరోగ్య సమస్యలపై శనివారం వివేకానందనగర్‌లోని వడ్డేపల్లి కమలమ్మ సీనియర్ సిటిజన్స్ భవనంలో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యోగి వేమన ఫౌండేషన్, హెల్పేజ్ ఇండియా, సీనియర్ సిటిజన్స్ కూకట్‌పల్లి శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా లండన్‌కు చెందిన ప్రముఖ సైకియాట్రిస్టులు కోటరాగ సుమేధ, పేర్ల విజయ్‌కుమార్ పాల్గొన్నారు. పెద్ద వయసులో వచ్చే మతిమరుపు, నిద్రలేమితో పాటు మలివయసులో వచ్చే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఎంఈవీ ప్రసాదరెడ్డి, సీనియర్ సిటిజన్స్ ఫెడరేషన్ కూకట్‌పల్లిశాఖ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, యోగా గురు సాంబశివారెడ్డి, గరికపాటి శర్మ, సీనియర్ సిటిజన్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి: భగత్‌సింగ్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, బీజేపీ నేతలు

మహనీయుల మార్గం అనుసరణీయం

కూకట్‌పల్లి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు దేశం కోసం తమ ప్రాణాలు అర్పించారని వారి చూపించిన బాటలో నడవాలని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. మూసాపేటలో ఉన్న భగత్‌సింగ్ విగ్రహానికి బీజేపీ శ్రేణులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత దేశభక్తి పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎర్రాస్వామి, రాష్ట్ర లీగల్ సెల్ సద్గుణరెడ్డి, ఓబీసీ నాయకులు నాగరాజు, సతీష్‌చారి, మనోహర్, మల్లేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ ఐదో ఫేజ్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో భగత్‌సింగ్ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నేతలు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ముమ్మారెడ్డి ప్రేమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

389 మందిపై కేసులు

● సైబరాబాద్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్
● వారాంతంలోనే ఎక్కువ నమోదు
● గతవారం తనిఖీల్లో పట్టుబడిన 315 మంది
● శిక్షతో పాటు జరిమానాకు జంకని మద్యంప్రియులు

హైదరాబాద్ సిటీ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడపరాదు. ఒకవేళ తనిఖీల్లో పట్టుబడితే కోర్టులో శిక్షతో పాటు జరిమానా ఉంటుంది. ఇది అందరికీ తెలుసు. ఇదే విషయమై పోలీసులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా మందుబాబులు పట్టించుకోవడం లేదు. యథేచ్ఛగా మద్యం తాగి వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు కారకులు అవుతున్నారు. తాజాగా ఆదివారం వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వారాంతంలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో ఏకంగా 389 మందిపై కేసులు నమోదయ్యాయి. గత వారం నిర్వహించిన వీకెండ్ తనిఖీల్లో 315 కేసులు నమోదయ్యాయి. ఇలా వారం వారం పోలీసులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నా, మందు బాబుల్లో మార్పు రావడం లేదు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 16 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో 389 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని ట్రాఫిక్ పోలీసులు ఆదివారం పేర్కొన్నారు.

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో ఒకేసారి 315 మంది ద్విచక్ర వాహనదారులు మద్యం తాగి వాహనాలను నడిపినట్లు పోలీసులు గుర్తించారు. అలాగే త్రీవీలర్ వాహనాలు 13, 4 వీలర్ వాహనాలు 59, భారీ వాహనాలు 2చొప్పున ఉన్నాయి. మద్యం తాగిన వారిలో 21-40 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారు 203 మంది ఉన్నారు. తరచూ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి వాహనాలను స్వాధీనం చేసుకొని, తాగిన వారిపై కేసులు నమోదు చేస్తున్నా వారిలో మార్పు రావడం లేదని పోలీసులు పేర్కొంటున్నారు. మద్యంమత్తులో డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమైతే 10 ఏళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

స్టేషన్‌వారీగా ..

మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో అత్యధికంగా 61 కేసులు, బాలానగర్ పీఎస్ పరిధిలో 54, జీడిమెట్లలో 41, అల్వాల్‌లో 36 మొత్తంగా 389 కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు.

389 కేసుల్లో 315 ద్విచక్ర వాహనదారులు...



సైబరాబాద్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణిని అధికారులు నిర్వహిస్తారు. జీహెచ్ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమలు, వీధి దీపాలు ఇతరత్రా సమస్యలు ఏమున్నా జెడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదుదారులు వినతులు ఇవ్వొచ్చు.

సమస్యలు పరిష్కరిస్తా : కార్పొరేటర్ నర్సింహయాదవ్

ఓల్డుబోయినపల్లి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో ఎలాంటి సమస్య వచ్చినా తనకు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ డివిజన్ ప్రజలకు సూచించారు. ఆదివారం ఉదయం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆయన జాగృతిహైన్ కాలనీలో పర్యటించారు. స్థానికుల నుంచి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలోని అంతర్గత రోడ్లు వేయాలని, చెత్త సమస్య తీవ్రంగా ఉందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. పారిశుధ్య సిబ్బంది చెత్తను ఎత్తడం లేదని, రెయిన్ వాటర్ సమస్య కూడా ఉందని విన్నవించారు.



మసీదుల వద్ద కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చిస్తున్న ప్రజాప్రతినిధులు

మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

ఖేల్‌కాలనీ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): రంజాన్ పర్వదినం సందర్భంగా డివిజన్ పరిధిలో గల అన్ని మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని మత పెద్దలకు డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి సూచించారు. ఈ నెల 27న రామచంద్రాపురంలోని ఈద్గావద్ద ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక ప్రార్థనలు, ఇఫ్తార్‌పై డివిజన్ నాయకులు, మతపెద్దలు, ఏరియా, వార్డు సభ్యులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. తాగునీరు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. 30న ఉగాది, 31న రంజాన్ రానుండడంతో పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. ఏటా డివిజన్ పరిధిలో గల ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇందులో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు కుమార్ గౌడ్, పరమేష్ యాదవ్, బూన్, అజీమ్, గౌస్, మునీర్, రాఫిక్, కుతుబుద్దీన్, యూసఫ్, అన్వర్, చాంద్ పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

పీజేఆర్‌నగర్‌లో ఇఫ్తార్ విందు

హైదర్‌నగర్, మార్చి23 (ఆంధ్రజ్యోతి): రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో మసీద్ కమిటీ అధ్యక్షుడు షౌకత్‌అలీ మున్నా, ప్రధాన కార్యదర్శి ముజీబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లింలు పాల్గొన్నారు.

సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఉత్సవాలు

ఖేల్‌కాలనీ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): హుడా ట్రేడ్ సెంటర్‌లో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో అట్టహాసంగా ప్రారంభమైన శ్రీ రామ సుదర్శన సహిత సహస్ర కలశ 6వ వార్షిక యజ్ఞ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లింగంపల్లిలోగల అతిపెద్ద దేవాలయాల్లో ఒకటిగా పేరొంది భక్తులచే నిత్యనీరాజనాలందుకుంటున్న సీతారామ చంద్రస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు త్రయాహ్నిక దీక్షతో జరుగనున్న మహోత్సవం కోసం ఆలయంలో భారీ ఏర్పాట్లు చేసి, కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఉత్సవంలో భాగంగా ఆదివారం ఉదయం ప్రధాన కలశ సహిత చతుస్థాన అర్చన, సహస్ర కమల సహిత సుదర్శన మూల మంత్రహోమం, సాయంత్రం హోమం, రుద్రహోమం, నీరాజనం, చతుర్వేద స్వస్తి తదితర ఉత్సవాలు జరిగాయి. సోమవారం శ్రీ సీతారామాంజనేయ సహిత ఆలయ ప్రధాన దేవతామూర్తులకు సహస్ర కలశ విశేష సుగంధ ద్రవ్య అభిషేకం, మహాపూర్ణాహుతి, రాత్రి ఉత్సవ మూర్తుల ఊరేగింపుతో మహోత్సవాలు ముగుస్తాయి.



ఆదివారం తెరిచిఉన్న శేరిలింగంపల్లి ఆసుపత్రి

ఆదివారం కూడా ఆరోగ్య కేంద్రాలు పనిచేయాలి

ఆదేశాలు జారీ చేసిన వైద్య ఆరోగ్యశాఖ సూపరింటెండెంట్

గచ్చిబౌలి, మార్చి23 (ఆంధ్రజ్యోతి): 'ఆదివారం సిబ్బంది ఆసుపత్రిలో ఉండరా' అనే శీర్షికతో శనివారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు ఆదివారం నుంచి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు యథావిధిగా పనిచేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. అందులో భాగంగా ఆదివారం ఉదయం 9 గంటలకే శేరిలింగంపల్లి ఆసుపత్రి తెరుచుకోవడం వల్ల సుమారు 50 మంది నిరుపేదలకు సేవలందించడం జరిగింది. అందులో సుమారు 8 మంది కుక్క కాటుకు గురైన వారికి సిబ్బంది సేవలందించడం గమనార్హం. వివిధ సమస్యలతో ఆసుపత్రికి వచ్చిన సుమారు 40 మంది సేవలందించినట్లు డ్యూటీ సిబ్బంది తెలిపారు. సుమారు రెండున్నర సంవత్సరాల తరువాత ఆదివారం ఆసుపత్రి తెరుచుకుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఇద్దరు ఏఎన్ఎం లను డ్యూటీలో ఉండాలని మండల మెడికల్ ఆఫీసర్ ఆదేశించడంతో ఇద్దరు ఏఎన్ఎం లు విధులు నిర్వర్తించారు.

హుడాకాలనీలో వెలగని వీధిదీపాలు

చందానగర్, మార్చి23 (ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ పరిధి హఫీజ్‌పేట్ డివిజన్ హుడాకాలనీ శివాలయం పరిసర వీధుల్లో వీధిదీపాలు వెలగడం లేదు. దీంతో నివాసితులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. అసలే రంజాన్ మాసం హుడాకాలనీలోని మసీదుకు వెళ్ళే రోడ్డు పొడవునా వెలగడంలేదు. జయశంకర్ పార్కుకు అనుకొని ఉన్న వీధుల్లో కూడా లైట్లు వెలగడంలేదు. రాత్రి సమయంలో డ్యూటీలు ముగించుకొని ఇంటికి రావాలంటే చిమ్మచీకటి, దాంతోపాటు కుక్కల బెడదతో ఆందోళనకు గురి అవుతున్నామని కాలనీవాసులు మొరపెట్టుకుంటున్నారు. గత రెండు నెలల నుంచి వీధిదీపాలు వెలగడంలేదని సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకునే వారు కరువయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధిదీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఏకాంత్‌గౌడ్

-హైదర్‌నగర్, (ఆంధ్రజ్యోతి)

అంతర్గత రహదారులు..
ఎన్నాళ్లీ అవస్థలు?

- పైప్‌లైన్ల కోసం రోడ్లను తవ్వేసి పూడ్చని వైనం
- ఎంఐజీకాలనీలో ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

ఖేల్‌కాలనీ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): భారతీనగర్ డివిజన్ పరిధిలో గల ఎంఐజీకాలనీ ఫేజ్1లో రహదారులు గుంతలమయంగా మారాయి. కాలనీలో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. తాగునీరు, డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణాల కోసం రోడ్ల మధ్యనే తవ్వేసి తిరిగి వాటిని పూడ్చకపోవడంతో అవి ప్రమాదభరితంగా మారాయి. ఒక పక్క రోడ్లపై గుంతలు, మరోపక్క రాత్రివేళల్లో వెలగని విద్యుత్ దీపాలతో వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులుండే ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, విద్యుత్ దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో కాలనీవాసులు విస్మయానికి గురవుతున్నారు. ప్రధాన రహదారులు తప్ప అంతర్గత రోడ్లు గ్రామీణ దారులను తలపిస్తున్నాయి. ఆయా ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ప్రజాప్రతినిధులు చెబుతున్నా.. పనులు సకాలంలో ప్రారంభించక పోవడంతో దశాబ్దాల క్రితం వేసిన రోడ్లు కొట్టుకుపోయి రాళ్లు తేలిపోయి ప్రమాదభరితంగా మారాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోనే అతి పెద్ద కాలనీగా పేరొందిన ఎంఐజీలో రోడ్లు దెబ్బతిన్నా.. అధికారులు కాలనీలో కనీసం పర్యటించకపోవడం, స్థానికులతో సమస్యలపై చర్చించకపోవడంపై అధికారులపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలు చోట్ల రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరైనప్పటికీ పనులు మాత్రం ఇంకా ప్రారంభం కాకపోవడంలో అధ్వాన్నపు రోడ్లపైనే కాలనీవాసులు రాకపోకలు సాగిస్తున్నారు. వర్షాకాలానికి ముందే నూతన రోడ్ల నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.





ఎంఐజీ కాలనీలో అధ్వానంగా మారిన అంతర్గత రోడ్లు

త్వరలో పనులు ప్రారంభిస్తాం



కాలనీలో రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయి. కాగా పలు సాంకేతిక కారణాల వల్ల నిర్మాణ పనులు ఆలస్యమయ్యాయి. నూతన రోడ్ల నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభిస్తాం. ఇప్పటికే కాలనీలో సగంపైగా రహదారుల నిర్మాణం పూర్తి చేశాం. డ్రైనేజీ పనుల వల్ల కొంత ఆలస్యం అయింది. ప్రస్తుతం కాలనీ అంతటా నూతన డ్రైనేజీ పనులు పూర్తయ్యాయి. వర్షాకాలానికి ముందే ముంపు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం పూర్తిచేస్తాం.

- సింధూ ఆదర్శ్‌రెడ్డి, భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్



మియాపూర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మియాపూర్, మార్చి23 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం మియాపూర్ సాయినగర్, డాక్టర్ రెడ్డీస్‌కాలనీ, హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీలో రూ.1,26,80,000 కోట్లతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి నాణ్యత ప్రమాణాలతో గడువులోగా పూర్తిచేయాలని, నిత్యం పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

మియాపూర్ డివిజన్‌లో ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ఇంకా పెండింగ్‌లో ఉన్న, చేయాల్సిన అభివృద్ధి పనులను సైతం పూర్తిచేస్తామన్నారు. స్థానికంగా ఎటువంటి సమస్యలు ఉన్నా కార్పొరేటర్.. తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే స్థానికులకు సూచించారు. అభివృద్ధి, సంక్షేమంతో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

'దావత్ ఏ ఇఫ్తార్'ను రద్దు చేయాలి

- ప్రభుత్వాన్ని కోరిన జస్టిస్ చంద్రకుమార్
- ఆ డబ్బును అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయాలని సూచన



సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

పంజాగుట్ట, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): రంజాన్ పండుగ సందర్భంగా ప్రజాధనంతో రాష్ట్ర ప్రభుత్వం ఎల్బీ స్టేడియంలో హంగు, ఆర్భాటాలతో నిర్వహించే దావత్ ఏ ఇఫ్తార్ విందును రద్దు చేయాలని ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ కోరారు. పండుగల పేరుతో దుబారా ఖర్చు ఎందుకని ఆయన ప్రశ్నించారు. సామాజిక ఉద్యమకారిణి సొగరా బేగం అధ్యక్షతన ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ వర్గాలకు చెందిన వారు పాల్గొని మాట్లాడారు. రంజాన్ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ విందుతో సుమారు రూ.70 కోట్ల ప్రజాధనం వృథా అవుతుందని చంద్రకుమార్ అన్నారు. ఈ నిధులను అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో అనుసరించిన పద్ధతిని ప్రస్తుత ప్రభుత్వం అనుసరించవద్దని పలువురు వక్తలు కోరారు. ప్రజాధనాన్ని వృథా చేయకుండా ప్రజాప్రతినిధులు తమ సొంత డబ్బులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇఫ్తార్ ఎలా జరగాలో తమ మత గ్రంథంలో రాసి ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు లుబ్నా సర్వత్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్‌ను రద్దు చేయాలని ఇప్పటికే సీఎంకు లేఖ రాసినట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు అయేషా ఫాతిమా, ఖుద్సియా తబస్సుమ్, తెలంగాణ ఉద్యమకారుడు సయ్యద్ రఫీ, దాస్ రామ్ నాయక్, షేక్ సాహిదా బేగం, సనాఉల్లా ఖాన్, సైరా భాను, అబ్దుల్ జబర్ హైమద్ మతిన్, స్నేహారెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన పెరియోపరేటివ్ మెడిసిన్ సదస్సు

హైదరాబాద్ సిటీ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): శస్త్రచికిత్స రోగుల సమగ్ర సంరక్షణపై పెరియోపరేటివ్ మెడిసిన్ కాన్‌క్లేవ్ దృష్టి సారిస్తుందని ఏఐజీ ఆస్పత్రి చీఫ్ డాక్టర్ సునీల్ టి. పాండ్యాక తెలిపారు. గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో రెండు రోజుల పెరియోపరేటివ్ మెడిసిన్ కాన్‌క్లేవ్ ఆదివారం సాయంత్రం ముగిసింది. సమావేశ వివరాలను డాక్టర్ పాండ్యాక వెల్లడించారు. సొసైటీ ఆఫ్ పెరియోపరేటివ్ ఫిజీషియన్ అనస్థీషియాలజిస్ట్ (సోప్ప), ఏఐజీ సంయుక్తంగా దీనిని నిర్వహించిందన్నారు. ఈ కాన్ఫరెన్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెరియోపరేటివ్ వైద్యులను ఒకచోట చేర్చిందన్నారు. శస్త్రచికిత్స అనంతరం రికవరీ ద్వారా డే కేర్ విధానాలుగా, సర్జికల్ క్రిటికల్ కేర్ మున్నగు అంశాల్లోనూ ఇందులో చర్చించినట్లు వివరించారు. శస్త్రచికిత్సా ప్రయాణం అంతటా వైద్య పరిస్థితులను నిర్వహించడం ద్వారా ఫలితాలను మెరుగు పర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, పెరియోపరేటివ్ మెడిసిన్ రోగి సంరక్షణలో కీలకమైన అంశంగా ఎక్కువగా గుర్తించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐజీ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ జి.వి. రావు, సొప్ప అధ్యక్షుడు డాక్టర్ ఎన్.సత్యనారాయణ, కార్యదర్శి డాక్టర్ రాజా నర్సింగ్ రావు, డాక్టర్ మణిమాల తదితరులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

కుత్బుల్లాపూర్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యుడు కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధి రంగానగర్‌లో ఆదివారం జరిగిన సీతారామాంజనేయ స్వామి దేవస్థానం వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ, సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీ వాసులు కలిసికట్టుగా వేడుకలను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమసంఘం అధ్యక్ష, కార్యదర్శులు బండారు వరప్రసాద్, జన్ను లక్ష్మణ్‌రావు, కోశాధికారి సరోజ, పద్మజారెడ్డి, శాంత, దుర్గయ్యనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీశైలంయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నిధుల కోసం వినతి



కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో లైబ్రరీ బిల్డింగ్, సింథటిక్ బాస్కెట్‌బాల్ అభివృద్ధి కోసం ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎంపీ కోటా కింద నిధులు విడుదల చేయాలని కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రధానకార్యదర్శి అంజిబాబు విజ్ఞప్తి చేశారు.

- కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి).

ఎంపీ ఈటల ప్రత్యేక పూజలు

కూకట్‌పల్లి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): మూసాపేటలోని యాదవబస్తీలో భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థానంలో దేవతామూర్తులకు నిర్వహించిన కల్యాణంలో మేడ్చల్-మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ కమిటీ సభ్యులు ఆయన్ను సాదరంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను అరికడదాం

షాపూర్‌నగర్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): డీవైఎఫ్ఐ, సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. షాపూర్‌నగర్ రైతుబజార్ నుంచి ఉషోదయ టవర్స్ వరకు మాదక ద్రవ్యాలను అరికడదాం, సమాజాన్ని కాపాడదాం అనే బ్యానర్‌తో ర్యాలీలో నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, పి.అంజయ్య, దేవదానం, శ్రీను, డీవైఎఫ్ నాయకులు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న డీవైఎఫ్ఐ, సీఐటీయూ నాయకులు



స్వాధీనం చేసుకున్న ఓజీ కుష్

ఓజీ కుష్ విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

- 203 గ్రాముల సరుకు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, మార్చి 23(ఆంధ్రజ్యోతి): నగరంలో వేర్వేరు ప్రాంతాల్లో ఓజీ కుష్ (హైడ్రో వీడ్) విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది అరెస్ట్ చేశారు. అమీర్‌పేట శ్రీనగర్ కాలనీలో చల్లా నారాయణ శ్రీనిధి అనే వ్యక్తి ఓజీ కుష్ విక్రయిస్తుండగా ఎక్సైజ్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద ఉన్న 101 గ్రామల ఓజీ కుష్‌ను స్వాధీనం చేసుకున్నారు. నాంపల్లికి చెంది న నరేందర్‌కుమార్ నుంచి ఓజీ కుష్ కొనుగోలు చేసినట్లు నారాయణ చెప్పడం తో నరేందర్ ఇంటిపై ఎక్సైజ్ ఎస్టీఎఫ్ బృందం దాడి చేసింది. అతడి ఇంట్లో 102 గ్రాముల ఓజీ కుష్‌ను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ సిబ్బంది నరేందర్‌ను అరెస్ట్ చేశారు. నిందితులను ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లలో అప్పగించారు.

లిఫ్ట్ గుంతలో పడి వ్యక్తి మృతి

దుండిగల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : లిఫ్ట్ గుంతలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాంపాల్ కుష్వహ(25) బౌరంపేట గ్రీన్ పార్కు ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న భవనంలో పనిచేస్తూ అక్కడే నివాసముంటున్నాడు. శనివారం రాత్రి 11 గంటలకు తన సోదరుడు కుష్వహ షాతో కలిసి అక్కడే భోజనం చేసిన అనంతరం ఐదవ అంతస్తులో నిద్రించడానికి వెళ్లాడు. అలా వెళ్లిన రాంపాల్ లిఫ్ట్ కోసం తీసిన గుంతలో ప్రమాదవశాత్తు పడి ప్రాణాలను కోల్పోయాడు. లిఫ్ట్ గుంతను తవ్వి నిర్లక్ష్యంగా వదిలివేయడం వల్లే తన సోదరుడు మృతి చెందాడని మృతుడి సోదరుడు దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పేట్‌బషీరాబాద్, మార్చి 23(ఆంధ్రజ్యోతి) : ఆర్థిక ఇబ్బందులతో ఎలుకల మందు తాగి ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ అడ్మిన్ ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన జితేందర్‌కుమార్ (27) భార్య సంగీతతో కలసి ఆరు నెలల క్రితం వలస వచ్చి సుభాష్‌నగర్‌లో నివసిస్తూ కూలీ పనులు చేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో అప్పుడప్పుడు జితేందర్ కుమార్ మానసిక వేదనలో ఉండేవాడు. ఈ నెల 21వ తేదీన రాత్రి 8 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్ళి తిరిగివచ్చిన అతడు చేతిలో ఉన్న ఎలుకల మందు ప్యాకెట్‌ను భార్యకు చూపించి ఆ మందు తాగానని చెప్పడంతో బంధువుల సహాయంతో భర్తను చికిత్స నిమిత్తం సూరారంలోని మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడు. ఆదివారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు భార్య తెలిపిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

'లేక్‌వ్యూ'లో ఉచిత వైద్యశిబిరం

మియాపూర్, మార్చి23 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ పరిధిలోని సాలిటర్ లేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్‌లో డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ రజితారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం షుగర్ 20 క్లినిక్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న వారికి వైద్యపరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వైద్యులను, ఆస్పత్రి నిర్వాహకులను అభినందించారు. ప్రజలు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో శిబిరం నిర్వాహకులు నీలవేణి, బస్వంత్‌రెడ్డి, సౌజన్య శంశీ, గణేష్, శ్రీకాంత్, రంగారెడ్డి, బిందు, స్రవంతి, స్థానికులు ఉమకిషన్, చంద్రకళ, సంతోష్, నరేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

నీటిని పొదుపు చేయడం భవిష్యత్ తరాలకు అవసరం



మాట్లాడుతున్న డీఎం రాజేష్

గచ్చిబౌలి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్క రూ నీటిని పొదుపుగా వాడుకుంటే భవిష్యత్తులో నీటి సమస్యలే రావని మెట్రోవాటర్ అధికారులు అన్నారు. ఆదివారం ప్రపంచ నీటి దినోత్సవాన్ని కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో శ్రీరాంనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాదాపూర్ మెట్రో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ రాజేశ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఉన్న నీటిని పొదుపుగా వాడుకొని.. మన భవిష్యత్ తరాలకు నీరు అందించడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. ప్రతీ ఒక్కరు తమ దైనందిన జీవితంలో బ్యాంకు ఖాతాలలో డబ్బులను ఏ విధంగానైతే పొదుపు చేస్తామో అదే విధంగా నీటిని కూడా చాలా పొదుపు చేయడం అవసరమని సూచించారు. నీటిని ఇంకుడు గుంతల ద్వారా పొదుపు చేయవచ్చని, అందుకే ప్రతి ఒక్కరు తమ తమ ఇంటి ముందు ఇంకుడు గుంతలను తవ్వుకుంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అవసరానికి మించి నీటిని వాడరాదని, అవసరం అయితే తప్ప నీటిని వృథాగా పోనివ్వ వద్దని సూచించారు. కార్యక్రమంలో డీజీఎం శరత్‌రెడ్డి, కొండాపూర్, జోయాన్స్ కాలనీల మేనేజర్లు సందీప్ రెడ్డి, విజన్‌రెడ్డిలతోపాటు శ్రీరాంనగర్ కాలనీ వాసులు, సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు

గచ్చిబౌలి, మార్చి23 (ఆంధ్రజ్యోతి): మెదక్ పార్ల మెంట్ సభ్యులు రఘునందన్ రావు జన్మదిన వేడుకలను గచ్చిబౌలిలోని ఆయన స్వగృహంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మెదక్, పటాన్‌చెరు, శేరిలింగంపల్లి నుంచి భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు.



పూజలో పాల్గొన్న బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

కుత్బుల్లాపూర్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధి రంగానగర్‌లో ఆదివారం జరిగిన సీతారామాంజనేయ స్వామి దేవస్థానం వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ, సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీ వాసులు కలిసికట్టుగా వేడుకలను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమసంఘం అధ్యక్ష, కార్యదర్శులు బండారు వరప్రసాద్, జన్ను లక్ష్మణ్‌రావు, కోశాధికారి సరోజ, సత్యనారాయణ, గుమ్మడి రామకృష్ణ, హన్మంతరావు, ఆనంద్, కరుణాకర్, రాఘవులు, పద్మజారెడ్డి, శాంత, దుర్గయ్యనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీశైలంయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ ప్రారంభం

పేట్‌బషీరాబాద్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): వ్యాయామంతో శారీరక ధృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. ఆదివారం జీడిమెట్ల డివిజన్‌లోని రుక్మిణి ఎస్టేట్‌లో రూ.11లక్షలతో పార్కులో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ తారా చంద్రారెడ్డి ఇదే జిమ్‌ను ప్రారంభించడంతో స్థానికంగా గందరగోళం నెలకొంది. ప్రజాప్రతినిధులు ప్రోటోకాల్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రారంభోత్సవం చేస్తే బాగుంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శేఖర్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షుడు నర్సింహులు, ప్రేమానందం, కోశాధికారి ప్రదీప్, శంకర్ రెడ్డి, నాయకులు సిద్దిరాములు, ప్రభాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

ఘనంగా కోటగుట్ట పెద్దమ్మ తల్లి జాతర

గాజులరామారం, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం డివిజన్ లాల్‌సాబ్‌గూడ రోడ్డు చింతల చెరువు సమీపంలోని కోటగుట్ట పెద్దమ్మతల్లి 14వ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం జరిగిన జాతరలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ హాజరై పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజల అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంజయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, లక్ష్మణ్, యాదయ్య, బాల చిత్తారి, కృష్ణ, నగేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కొలన్ హన్మంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

● కొలన్ హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. నిజాంపేట కార్పొరేషన్ 2వ వార్డు జీపీఆర్ లే అవుట్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరబాబు ఆధ్వర్యంలో కాలనీవాసులు ఆదివారం హన్మంత్‌రెడ్డిని కలిసి విన్నవించుకుంటున్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఎదుర్కొంటున్న సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి వీలైనంత త్వరగా సీసీరోడ్డు, డ్రైనేజీ వేయడానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, అంబారెడ్డి, రాకేష్ రెడ్డి, కాలనీ వాసులున్నారు.



మహిళా దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ

మహిళా దినోత్సవ వేడుకలు

నిజాంపేట్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : ఆర్య వైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం నిజాంపేటలోని సప్తపది ఫంక్షన్ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా నిజామాబాద్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందించదగిన విషయమన్నారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్, ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శిల్పి వందనపు, శంకర్, కట్ట రవి, మహిళా విభాగం అధ్యక్షురాలు కవిత, నవీన్‌కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు సౌమ్య, మౌనిక, వినయ్, సురేష్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పట్టభద్రులుగా మారిన చిన్నారులు

పట్టభద్రులైన చిన్నారులు!

కుత్బుల్లాపూర్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వరనగర్‌లోని ఓ ప్లే స్కూల్‌లో ఆదివారం జరిగిన కాన్వొకేషన్ డే వేడుకలను పాఠశాల డైరెక్టర్ డా.పూర్ణిమ ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. పలు విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మధుబాల, విద్యార్థులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్పలో లూనా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీజేపీ నాయకులు ఆకుల సతీష్, నల్ల జయశంకర్‌గౌడ్‌లు ప్రారంభించారు. జీడిమెట్ల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి)

భగత్‌సింగ్ వర్ధంతి



జగద్గిరిగుట్ట చివరి బస్టాండ్‌లో అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన భగత్‌సింగ్ వర్ధంతి వేడుకల్లో వెంకటేష్ యాదవ్, సీపీఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, దుర్గయ్య, శ్రీనివాస్

- జీడిమెట్ల, మార్చి 23(ఆంధ్రజ్యోతి)

ఆహ్వానం



నిజాంపేట కార్పొరేషన్ శ్రీనివాస్‌నగర్ కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మార్చి 29న జరుగనున్న బ్యాడ్మింటన్ లీగ్ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు.

- నిజాంపేట్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి)

అధ్వానంగా అంతర్గత రహదారులు



భగత్‌సింగ్‌నగర్ 23వ రోడ్డు గుంతల్లో చేరిన వరదనీరు



ఎన్టీఆర్‌నగర్ సురేందర్‌నగర్‌లో అధ్వానంగా రోడ్డు

● ఇబ్బందుల్లో ప్రజలు

● పట్టించుకోని అధికారులు

కుత్బుల్లాపూర్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలోని అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. ఎక్కడ చూసినా డ్రైనేజీ లైన్‌లు వేసి మరమ్మతులు చేయకపోవడంతో వర్షపు నీటికి అంతర్గత రహదారులు శిథిలమై ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. పాదచారులు అడుగు తీసి అడుగు వేయలాంటేనే భయాందోళనకు గురవుతున్నారు. రాత్రిపూట ఈ సమస్య తీవ్రంగా ఉంటుందని, వాహనదారులైతే అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు తెలుపుతున్నారు. ప్రతి వీధిలో ఇదే సమస్య ఉన్నప్పటికీ అధికారులు, పాలకులు పట్టించుకున్న పాపాన పోవడంలేదని ఆయా కాలనీల వాసులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

చింతల్ డివిజన్‌లో..

- చింతల్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్ రోడ్ నంబర్ 23 మూలమలుపులో ఏర్పడిన గుంతలో నీరు చేరి లోతు తెలియక అందులో పలువురు పడిపోతున్నారు.
- భగత్‌సింగ్‌నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో మ్యాన్‌హోల్ లీకై మురుగంతా బయటకి పొంగుతుండటంతో రోడ్డు శిథిలమై గుంతగా మారింది.
- భగత్‌సింగ్‌నగర్ నుంచి విజయనగర్ వెళ్లే రోడ్డు శిథిలమై కంకర తేలడంతో వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారు.

కుత్బుల్లాపూర్ డివిజన్‌లో...

- సూర్యనగర్‌లోని హనుమాన్ దేవాలయం దాటిన తర్వాత యూనిక్ స్కూల్ మూలమలుపులో రోడ్డు శిథిలమైంది.
- ఎన్టీఆర్‌నగర్ సమీపంలోని సురేందర్‌నగర్‌లో డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ నిర్మించి ప్యాచ్‌లను పూర్తిచేయకపోవడంతో ఎగుడు దిగుడుగా ఉంది. అలాగే కొన్ని మ్యాన్‌హోల్స్ ఎత్తుగా ఉండి రాకపోకలకు ఇబ్బందిగా మారింది.
- పద్మానగర్ రింగురోడ్డు నుంచి ఎంఎన్‌రెడ్డినగర్ రోడ్డులో మ్యాన్‌హోల్స్ కుంగిపోయి ప్రమాదాలను పిలుస్తున్నట్లుగా మారాయి.

మరమ్మతులు చేయిస్తాం

ఈ విషయంపై కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డిలను వివరణ కోరగా.. ప్రమాదకరంగా ఉన్న రోడ్లను త్వరలోనే పరిశీలిస్తాం. అత్యవసరమైన ప్రాంతంలో తక్షణమే మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి



భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

నిజాంపేట్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ తమవంతు పాటుపడాలని సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పి.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా ప్రగతినగర్ చౌరస్తాలో సీపీఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ ప్రభుత్వం ముందు ధైర్యంగా తలెత్తి నిలబడ్డారని, ఉరితాడును సైతం ముద్దాడారని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను అరికడదాం



ర్యాలీ నిర్వహిస్తున్న డీవైఎఫ్ఐ, సీఐటీయూ నాయకులు

షాపూర్‌నగర్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): డివైఎఫ్ఐ, సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. షాపూర్‌నగర్ రైతుబజార్ నుంచి ఉషోదయ టవర్స్ వరకు మాదక ద్రవ్యాలను అరికడదాం, సమాజాన్ని కాపాడదాం అనే బ్యానర్‌తో ర్యాలీలో నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, పి.అంజయ్య, దేవదానం, శ్రీను, డీవైఎఫ్ఐ నాయకులు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

నత్తనడకన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ

షాపూర్‌నగర్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కష్టతరంగా మారుతోంది.

కొత్త నిబంధనల వల్ల రిజిస్ట్రేషన్లకు వచ్చే క్రయ విక్రయదారులు అవస్థలు పడుతున్నారు. కార్యాలయంలోని కంప్యూటర్లు సర్వర్ డౌన్ కారణంగా ఒక రోజులో జరిగే పని రెండు, మూడు రోజులు పడుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రోజుకు 40 వరకు స్లాట్స్ బుక్ చేయాలని సూచించడం జరిగింది. రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో జాప్యాన్ని అధిగమించేందుకు అధికారులు తగువిధంగా చర్యలు తీసుకుని, వేగవంతం చేయాలని కోరుతున్నారు.



సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం

లిఫ్ట్ గుంతలో పడి వ్యక్తి మృతి

దుండిగల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : లిఫ్ట్ గుంతలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాంపాల్ కుష్వహ(25) బౌరంపేట గ్రీన్ పార్కు ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న భవనంలో పని చేస్తూ అక్కడే నివాసముంటున్నాడు. శనివారం రాత్రి 11 గంటలకు తన సోదరుడు కుష్వహా షాతో కలిసి అక్కడే భోజనం చేసిన అనంతరం ఐదవ అంతస్తులో నిద్రించడానికి వెళ్లాడు. అలా వెళ్లిన రాంపాల్ లిఫ్ట్ కోసం తీసిన గుంతలో ప్రమాదవశాత్తు పడి ప్రాణాలను కోల్పోయాడు. లిఫ్ట్ గుంతను తవ్వి నిర్లక్ష్యంగా వదిలివేయడం వల్లే తన సోదరుడు మృతి చెందాడని మృతుడి సోదరుడు దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పేట్‌బషీరాబాద్, మార్చి 23(ఆంధ్రజ్యోతి) : ఆర్థిక ఇబ్బందులతో ఎలుకల మందు తాగి ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ అడ్మిన్ ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బీహార్‌కు చెందిన జితేందర్‌కుమార్(27) భార్య సంగీతతో కలసి ఆరు నెలల క్రితం వలస వచ్చి సుభాష్‌నగర్‌లో నివసిస్తూ కూలి పనులు చేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో అప్పుడప్పుడు జితేందర్ కుమార్ మానసిక వేదనలో ఉండేవాడు. ఈ నెల 21న రాత్రి 8 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగివచ్చిన అతడు చేతిలో ఉన్న ఎలుకల మందు ప్యాకెట్‌ను భార్యకు చూపించి ఆ మందు తాగానని చెప్పడంతో బంధువుల సహాయంతో భర్తను చికిత్స నిమిత్తం సూరారంలోని మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడు. ఆదివారం పేట్‌బషీరాబాద్ పోలీసుకు భార్య తెలిపిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



షాపూర్‌నగర్ ఉషోదయ చౌరస్తాలో రెడ్ సిగ్నల్ వద్ద జీబ్రాలైన్ దాటి ఆగిన వాహనదారులు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కుత్బుల్లాపూర్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడంలేదు. రోడ్డు ప్రమాదాలను నివారించడంతో పాటు సమయానికి గమ్య స్థానాలకు చేరుకునేందుకు ప్రధాన కూడళ్లలో సిగ్నల్స్ వ్యవస్థ ఉంటుంది. దానికి తగినవిధంగా వాహనదారులు రాకపోకలు సాగించాలి. కానీ షాపూర్‌నగర్, ఐడీపీఎల్, చింతల్, కుత్బుల్లాపూర్, సూరారంతో పాటు పలు ప్రధాన చౌరస్తాల్లో సిగ్నళ్ల ప్రకారం కాకుండా ఇష్టానుసారంగా వాహనదారులు రోడ్డు దాటుతున్నారు. మరికొందరు జీబ్రాలైన్ దాటి ముందుకెళ్లి నిలబడుతున్నారు. సంబంధిత అధికారులు వాహనదారులు నిబంధనలు పాటించేలా చూడాలని పలువురు కోరుతున్నారు.



బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న భరతసింహారెడ్డి

సమస్యల పరిష్కారానికి కృషి

పేట్‌బషీరాబాద్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లో వెంకన్నహిల్స్, ప్రశాంతనగర్ రోడ్డులో నూతనంగా నిర్మించిన బ్రిడ్జి పనులను బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరతసింహారెడ్డి కాలనీ వాసులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు కాలనీలో నీరు నిలుస్తున్న ప్రాంతాలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. త్వరలోనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని వారికి హామీఇచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు శ్రీను, జయం చారి, శ్రవణ్, మురళి, చంద్రశేఖర్‌రెడ్డి, మల్లీశ్వరావు, అంజనేయులు, క్రిష్ణమూర్తి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్యాచ్‌వర్క్ పనులు పూర్తిచేయాలి



తవ్వి వదిలేసిన హెచ్ఏఎల్‌కాలనీలోని రోడ్డు

షాపూర్‌నగర్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): పలు కాలనీలు, బస్తీల్లో అభివృద్ధి పేరుతో రోడ్లు తవ్వి పైపులైన్లు వేసి ప్యాచ్‌వర్క్ పనులు అసంపూర్తిగా వదిలేయడంతో ఈ రోడ్ల వెంట రాకపోకలు సాగించే వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రోడ్డు మధ్యలో తవ్వి వదిలేయడంతో గుంతలు ఏర్పడి వర్షం వచ్చినపుడు, వాహనాలపై వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల సమస్యలు ప్రజాప్రతినిధులకు తెలిసినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తవ్వి వదిలేసిన రోడ్లలో ప్యాచ్‌వర్క్ పనులను పూర్తిచేయాలని కోరుతున్నారు.

'దావత్ ఏ ఇఫ్తార్'ను రద్దు చేయాలి

● ప్రభుత్వాన్ని కోరిన జస్టిస్ చంద్రకుమార్

పంజాగుట్ట, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): రంజాన్ సందర్భంగా ప్రజాధనంతో ప్రభుత్వం ఎల్బీ స్టేడియంలో హంగు, ఆర్భాటాలతో నిర్వహించే దావత్ ఏ ఇఫ్తార్ విందును రద్దు చేయాలని ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ కోరారు. పండుగల పేరుతో దుబారా ఖర్చు ఎందుకని ప్రశ్నించారు. సామాజిక ఉద్యమకారిణి సాగరా బేగం అధ్యక్షతన ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ వర్గాలకు చెందినవారు పాల్గొని మాట్లాడారు. రంజాన్ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ విందుతో సుమారు రూ.70 కోట్ల ప్రజాధనం వృథా అవుతుందని చంద్రకుమార్ అన్నారు. ఈ నిధులను అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు. ప్రజాధనాన్ని వృథా చేయకుండా ప్రజాప్రతినిధులు తమ సొంత డబ్బులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇఫ్తార్ ఎలా జరగాలో తమ మత గ్రంథంలో రాసి ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు లుబ్నా సర్వత్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్‌ను రద్దు చేయాలని ఇప్పటికే సీఎంకు లేఖ రాసినట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు అయేషా ఫాతిమా, ఖుద్సియా తబస్సుమ్, తెలంగాణ ఉద్యమకారుడు సయ్యద్ రఫీ, దాస్ రామ్ నాయక్, షేక్ సాహిదా బేగం, సనాఉల్లా ఖాన్, సైరా భాను, అబ్దుల్ జబర్ హైమద్ మతిన్, స్నేహారెడ్డి పాల్గొన్నారు.